ప్రజాశక్తి
గురువారం 11 డిసెంబర్ 2025
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

బాలోత్సవం అదరహో

- రెండో రోజూ సందడే సందడి
- కళారూపాలతో ఆకట్టుకున్న చిన్నారులు
- హుషారెక్కించిన జానపద గీతాలు

బృంద నృత్యాలతో ఆకట్టుకున్న విద్యార్థినులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖలోని సెయింట్ ఆంథోనీ తెలుగు మీడియం ప్రైమరీ స్కూల్లో నిర్వహిస్తున్న విశాఖ బాలోత్సవం - 2025లో భాగంగా రెండో రోజు తలపెట్టిన బహుముఖ కార్యక్రమాలు అదరహో అనిపించాయి. విద్యార్థుల సృజనాత్మకతకు అద్దం పట్టాయి. వార్తా రచన, కథా రచన, కవితా రచన, కథా విశ్లేషణ, డిబేట్ (టీమ్), వక్తృత్వం (తెలుగు, ఇంగ్లీష్), అంతర్జాలంలో అన్వేషణ, మెమొరీ టెస్ట్, కథ చెపుతాను, జానపద నృత్యం (సోలో, బృందం), దేశభక్తి గీతాలాపన (బృందం, సోలో), లఘు నాటికలు, క్లాసికల్ డ్యాన్స్ (సోలో), ఏకపాత్రాభినయం, జానపద గీతాలాపన (బృందం), వాయిద్య గానం (ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్), స్టాండప్ కామెడీ వంటి విభిన్న పోటీలు విద్యార్థుల్లోని కళాప్రతిభను వెలికితీశాయి. తొలి రోజు మాదిరిగానే రెండో రోజూ వేలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అంతర్జాలంలో అన్వేషణ విభాగంలో 'ట్రంప్ భారత్‌పై విధించిన టారిఫ్‌లు' అనే అంశంపైనా, వార్తా రచనలో విశాఖపట్నంలో పెరుగుతున్న మత్తు, గంజాయిపై చర్యలు, ప్రతి వార్డ్‌కు ఒక క్రీడా మైదానం ఏర్పాటు వంటి సామాజిక సమస్యలపై చర్చలు మిగతా 2లో..

నాటకంలోని ఓ సన్నివేశం

జానపద గీతాలను ఆలపిస్తున్న విద్యార్థులు

నర్సీపట్నంలో విరాళాలు సేకరిస్తూ ప్రచారం చేపడుతున్న సిఐటియు నాయకులు, ముఠా కార్మికులు

జోరుగా సిఐటియు జాతీయ మహాసభ ప్రచారం

వార్తలు 8లో..

నేడు పలు ఇండిగో విమానాలు రద్దు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దేశీయ విమానయాన సంస్థ ఇండిగోలో నెలకొన్న సంక్షోభం కారణంగా గురువారం విశాఖ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించాల్సిన 12 ముఖ్యమైన సర్వీసులు రద్దయ్యాయి. రద్దయిన విమానాలలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్, ఢిల్లీ వంటి ప్రధాన నగరాలకు వెళ్లే సర్వీసులు ఉన్నాయి. ఈ క్రమంలో 618 - 307 హైదరాబాద్ - విశాఖపట్నం - హైదరాబాద్, 217 - 218 బెంగళూరు - విశాఖపట్నం -బెంగళూరు, 581 - 881 చెన్నయ్ - విశాఖపట్నం - చెన్నయ్, 208 - 783 హైదరాబాద్ - విశాఖపట్నం - హైదరాబాద్, 6679 - 6680 ఢిల్లీ -విశాఖపట్నం - ఢిల్లీ, 6285 - 6286 హైదరాబాద్ - విశాఖపట్నం -హైదరాబాద్ విమానాలు రద్దయ్యాయి. విమానాల రద్దుకుగల ప్రధాన కారణం ఆపరేషనల్ సిబ్బంది, షెడ్యూలింగ్ సమస్యలే కారణమని తెలుస్తోంది.

సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

వార్త 2లో..

ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుండి మినహాయించాలి

వార్త 5లో..

అంగన్వాడీల ధర్నాను జయప్రదం చేయాలి

వార్త 8లో..

పెండింగ్ బిల్లులు చెల్లించండి

జివిఎంసి కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్

గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టిన కాంట్రాక్టర్లు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : 14 నెలలుగా పెండింగ్‌లో ఉన్న రూ.400 కోట్ల బిల్లులను వెంటనే చెల్లించాలని జివిఎంసి కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. జివిఎంసి పరిధిలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల బకాయిలు చెల్లించాలని కోరుతూ బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా ఇవ్వాల్సిన ఎస్‌టిఎఫ్, జిజిఎంపిల పెండింగ్ బిల్లులను కూడా వెంటనే చెల్లించాలన్నారు. తాము కడుతున్న డిపాజిట్లకు సంబంధించి ఇఎండి, ఎఫ్ఎస్‌డి, ఎఎస్‌డిలు రెండు సంవత్సరాల కాల వ్యవధి అయిన వెంటనే తమకు అందేలా సాఫ్ట్‌వేర్ తయారు చేయాలని కోరారు. పద్ధతి ప్రకారం కాంట్రాక్టు పేమెంట్లు జరిపించాలని విజ్ఞప్తి చేశారు. అడ్డదారిలో బిల్లులు ఇచ్చే విధానాన్ని పూర్తిగా నిలిపివేయాలన్నారు. చేసిన పనులకు జివిఎంసి వారు బిల్లులు చెల్లించకపోవడం వల్ల రొటేషన్ చేయలేక ఆర్థిక ఇబ్బందులలో ఉన్నామని వాపోయారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. జివిఎంసి బడ్జెట్ ఉన్న వర్కులకు మాత్రమే టెండర్లు పిలవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న నిధి పోర్టల్ నుంచి జివిఎంసికి మినహాయింపు మిగతా 2లో..

ప్రశాంతంగా టెట్

- 91.05 శాతం మంది హాజరు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) బుధవారం విశాఖ నగర పరిధిలోని 5 కేంద్రాలలో ఉదయం, ఒక కేంద్రంలో మధ్యాహ్నం ప్రశాంతంగా జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్ రెండు పరీక్షా కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు ఐదు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. రెండు పూటల్లో మొత్తం 2001 మంది అభ్యర్థులకుగాను 1822 మంది (91.05 శాతం) హాజరయ్యారు. అయాన్ డిజిటల్ (చినముషిడివాడ), చైతన్య ఇంజినీరింగ్ కళాశాల (కొమ్మాది), నోబుల్ ఇనిస్టిట్యూట్ (లంకెలపాలెం), విజ్ఞాన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (దువ్వాడ), విజ్ఞాన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ (దువ్వాడ) కేంద్రాల్లో ఉదయం పరీక్షలు నిర్వహించారు. మధ్యాహ్నం అయాన్ డిజిటల్ (చినముషిడివాడ)లో ఈ పరీక్షలు జరిగాయి.

పేదల గృహ నిర్మాణాలు వేగవంతం

విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పేదల గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో గృహ నిర్మాణ ప్రగతిపై హౌసింగ్ అధికారులు, స్పెషల్ అధికారులు, జోనల్ కమిషనర్లతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వివిధ దశలలో ఉన్న పేదల గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయడంపై దిశా నిర్దేశం చేశారు. మార్చి 2026 నాటికి గృహ నిర్మాణ పనులు పూర్తి చేయవలసి ఉన్నందున సంబంధిత అధికారులంరూ పేదల గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోజుకు 200 ఇళ్ల చొప్పున పూర్తి చేసి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. మార్చినాటికి పూర్తి చేసుకోకపోతే ఇంటితో పాటు స్థల పట్టా కూడా రద్దు చేయనున్నట్టు లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. అదనపు ఆర్థిక సహాయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. జోనల్ కమిషనర్లు పురోగతిపై దృష్టి పెట్టాలని, ప్రతి సచివాలయంలో జియో ట్యాగింగ్ పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, లక్ష్యసాధనలో మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

పెండింగ్ బిల్లులు చెల్లించండి

ఇవ్వాలని కోరారు. జివిఎంసి చెల్లింపులు జరిపిన లిస్టును జివిఎంసి అకౌంట్స్ అధికారులు పోర్టల్‌లో పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పివివి.నాగరాజు, గౌరవాధ్యక్షులు టి.వీరారెడ్డి, ఆర్‌వి.రమణారావు, ఉపాధ్యక్షులు జి.సింహాచలం, కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.రమేష్, అధిక సంఖ్యలో కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

పేదల గృహ నిర్మాణాలు వేగవంతం

వెనుకబడిన వారిపై తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ సత్తిబాబు, భీమిలి ఆర్‌డిఓ సంగీత్ మాధుర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జోనల్ కమిషనర్లు, హౌసింగ్ డిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

బాలోత్సవం అదరహో

సాగాయి. తెలుగు కథా రచనలో 'సమాజాన్ని మార్చిన ఒక చిన్నారి', 'పుస్తకంలో నుంచి బయటికి వచ్చిన ఒక బొమ్మ' అనే ఆకర్షణీయ అంశాలపై పోటీలు సాగాయి. కవితా రచనలో 'సమానత్వం – మన బాధ్యత' అనే థీమ్‌తో కులం, మతం, లింగం వ్యత్యాసాలకు అతీతంగా అందరినీ సమానంగా గౌరవించాలనే సందేశంతో పోటీలు నడిచాయి.

ఉపన్యాసాల్లో 'దేశభక్తి – విద్యార్థుల బాధ్యత', 'దేశ భవిష్యత్తు – యువత చేతుల్లోనే' 'పుస్తకాలు – జ్ఞానార్జన, కృత్రిమ మేధస్సు – భవిష్యత్తు ఉద్యోగాలపై ప్రభావం అనే అంశాలపై విద్యార్థులు ఆకట్టుకునేలా ప్రసంగాలు చేశారు. గ్రూప్ డిస్కషన్‌లో 'సాంకేతికత వల్ల మనుషుల మధ్య సంబంధాలు తగ్గుతున్నాయా ?' అనే అంశంపై ఆసక్తికర చర్చ జరిగింది. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, సామాజిక అవగాహనలను పెంపొందించుకున్నారు.

ఈ ఉత్సవ నిర్వహణకు నగరంలోని వంద మంది ప్రముఖ కవులు, కళాకారులు, విద్యావేత్తలు న్యాయ నిర్ణేతలుగా, మరో వంద మంది వాలంటీర్లుగా సహకరించారు. ఇలాంటి ఉత్సవాలు పిల్లల్లో సృజనాత్మకతను మరింత పెంచుతాయని, బహుముఖ కార్యక్రమాలు విద్యార్థులకు ఒక అద్భుతమైన అవకాశంగా మారాయని బాలోత్సవం ప్రధాన కార్యదర్శి జిఎస్.రాజేశ్వరరావు, అధ్యక్షులు పి.రఘు అన్నారు.

పన్నుల వసూళ్లు వేగవంతం చేయండి

ప్రజాశక్తి – ఎంవిపి.కాలనీ : జివిఎంసి పరిధిలోని ఆస్తి, ఖాళీ జాగా పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కమిషనర్ కేతన్ గార్గ్ జివిఎంసి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో డిసి (ఆర్) ఎస్.శ్రీనివాసరావు, రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరో నాలుగు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులతో పాటు పాత బకాయిలు, నీటి ఛార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి పన్నులను వసూలు చేయాలని ఆదేశించారు.

ఎన్‌జిఒ అసోసియేషన్ అధ్యక్షునిగా నారాయణరావు

ప్రజాశక్తి – విశాఖ కలెక్టరేట్ : ఏపి ఎన్‌జిఒ అసోసియేషన్ విశాఖపట్నం తాలూకా యూనిట్ ఎన్నికలు బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఎన్‌జివోస్ హోమ్‌లో జరిగాయి. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా వై.నారాయణరావు, కార్యదర్శిగా జి.చంద్రరావు, కోశాధికారిగా డి.రామారావు, సహాధ్యక్షులుగా నగేష్ పట్నాయక్, కార్యనిర్వాహక కార్యదర్శిగా పి.ఆనంద రెడ్డి, ఉపాధ్యక్షులుగా డి.శ్రీనుబాబు, జి.రామ్ ప్రసాద్, ఎమ్‌డి.గౌస్, పి.సురేష్ కుమార్, పి.భవాని, సంయుక్త కార్యదర్శులుగా ఎ.మన్మోహన్, కె.సురేష్, ఎ.మంగరాజు, ఎస్.అచ్చిబాబు, సిహెచ్.బంగారు రాజు, బి.పుష్పలత ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎవిఎస్ఎస్వి.సుబ్రహ్మణ్యం, సహాయ ఎన్నికల అధికారిగా పి.అప్పలరాజు, ఎన్నికల పరిశీలకులుగా ఎవి.సత్యనాగమణి వ్యవహరించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారందరికీ అసోసియేషన్ నాయకులు కె.ఈశ్వరరావు అభినందనలు తెలిపారు.

అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ: మహారాణిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీచ్ రోడ్డులో బహుళ అంతస్తుల నివాస భవనంలో తెల్లవారుజామున 7:15 గంటలకు అగ్నిప్రమాదం సంభవించింది. విషయం తెలిసిన వెంటనే నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రతబాగ్చి, ప్రమాదస్థలికి చేరుకుని, స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఆయన సిబ్బందిని అప్రమత్తం చేస్తూ, ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు. మంటలు పూర్తిగా అదుపులోనికి వచ్చాయి. అనంతరం సిపి మీడియాతో మాట్లాడుతూ భవనంలో ఫైర్‌సేఫ్టీని తనిఖీ చేయగా, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌లు కాలం చెల్లినవిగా ఉన్నాయని, వాటి వినియోగంపై నివాసితులకు అవగాహన లేదని గుర్తించారు. తక్షణమే ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులను ఆదేశిస్తూ, నగరంలోని అన్ని బహుళ అంతస్తుల భవనాలకు ఫైర్ సేఫ్టీ ఆడిట్ ఎలక్ట్రిక్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని సూచించారు. కాలం చెల్లిన పరికరాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని, అలాగే నివాసితులకు వాటి వినియోగంపై శిక్షణ ఇవ్వాలని సూచించారు.

సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి – విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 12న విశాఖలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు సంబంధించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సమన్వయ లోపం లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిఎం ఉండవల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా నేరుగా ఐటి హిల్ నెంబర్ 3 వద్దనున్న హెలిప్యాడ్‌కు చేరుకుంటారని, అక్కడి నుంచి హరిత రిసార్ట్స్ పక్కనున్న స్థలంలో జరిగే కాగ్నిజెంట్ క్యాంపస్ భూమి పూజ వద్దకు రోడ్డు మార్గంలో చేరుకుంటారని తెలిపారు. అక్కడ భూమిపూజ అనంతరం కాగ్నిజెంట్ ప్రతినిధులతో భేటీ అవుతారన్నారు. ఐటి కంపెనీల ప్రతినిధులు, అధికారులతో ప్రత్యేక మీటింగు ఉంటుందన్నారు. అక్కడ ప్రసంగం అనంతరం రుషికొండ వద్దనున్న ఎ–1 గ్రాండ్‌కు చేరుకొని అక్కడ జరిగే విఇఆర్ (వైజాగ్ ఎకనామిక్ రీజియన్) సమావేశంలో పాల్గొంటారని వివరించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ మీటింగు హాలులో వివిధ విభాగాల అధికారులు, కాగ్నిజెంట్ ప్రతినిధులు, పోలీసు అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు.

ఐటి హిల్ నెంబర్ 3 హెలిప్యాడ్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ప్రజా ప్రతినిధులు వేచి ఉండేందుకు వీలుగా తాత్కాలిక టెంట్లు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ వసతి కల్పించాలని కలెక్టర్ సూచించారు. హెలిప్యాడ్ నుంచి కాగ్నిజెంట్ క్యాంపస్ వరకూ గల రోడ్డులో గోతులను పూడ్చాలని, జంగిల్ క్లియరెన్స్ చేయాలని జివిఎంసి అధికారులకు చెప్పారు. ఎ–1 గ్రాండ్ కన్వెన్షన్ హాలులో జరగనున్న వైజాగ్ ఎకనామిక్ రీజియన్ మీటింగు వద్ద తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిఎస్‌తో పాటు ఇతర శాఖల రాష్ట్ర స్థాయి అధికారులు, కోస్తాంధ్ర జిల్లాలకు చెందిన కలెక్టర్లు, విశాఖ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, ఐటి కంపెనీల ప్రతినిధులు భాగస్వామ్యం అవుతారని తెలిపారు. సమావేశంలో జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డిసిపి మణికంఠ చందోలు, భీమిలి ఆర్‌డిఓ సంగీత్ మాధుర్, కాగ్నిజెంట్ ప్రతినిధులు, ఎపిఐఐసి అధికారులు, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రానికి చేరిన 'వైసిపి కోటి సంతకాలు'

విశాఖలో సేకరించిన సంతకాల బాక్సుల వద్ద వైసిపి నేతలు

ప్రజాశక్తి – ఎంవిపి.కాలనీ : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యాన తలపెట్టిన కోటి సంతకాల సేకరణకు సంబంధించిన ప్రక్రియ తుది అంకానికి చేరింది. దీంతో నియోజకవర్గాల్లో సేకరించిన సంతకాల పత్రాలను బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కెకె.రాజు, నియోజకవర్గ సమన్వయకర్తలు మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, మజ్జి శ్రీనివాసరావు, సిరి సహస్ర, మళ్ల విజయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దేవరాపల్లి : మాడుగుల నియోజకవర్గం నుంచి సేకరించిన 50 వేల సంతకాల పుస్తకాలను అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయానికి తరలించారు. మండలంలోని తారువ గ్రామంలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో ఈ పుస్తకాలను తరలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఈర్లె అనురాధ పాల్గొన్నారు.

యలమంచిలి టౌన్ : యలమంచిలి నియోజకవర్గం నుండి 60వేలు సంతకాలు సేకరించినట్లు ఆ పార్టీ నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ తెలిపారు.

యస్.రాయవరం : పాయకరావుపేట నియోజకవర్గంలో 55వేల సంతకాలను సేకరించినట్లు మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు తెలిపారు. బుధవారం మండలంలోని అడ్డరోడ్డు పార్టీ కార్యాలయంలో సంతకాలు సేకరణ పత్రాలు మీడియా సమక్షంలో ప్యాకింగ్ చేశారు.

తగరపువలస : భీమిలి నియోజకవర్గంలో సేకరించిన సంతకాల పత్రాలను జిల్లా కేంద్రానికి భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు అప్పగించారు. ఈ సందర్భంగా తగరపువలసలో మజ్జి శ్రీనివాసరావు, ఆయన కుమార్తె సిరిసహస్ర ఆధ్వర్యాన తగరపువలస అంబేద్కర్ విగ్రహం నుంచి వైఎస్ఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో సేకరించిన 95,500 సంతకాల పత్రాలతో వైసిపి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కెకె.రాజు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కటుమూరి సతీష్, బాణాల శ్రీనివాసరావు, అల్లు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

26న రంగా వర్ధంతి సభ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: రాధారంగా రాయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26 న సాయంత్రం 4 గంటలకు విశాఖపట్నం ఆర్‌కె బీచ్ లో దివంగత వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి సందర్భంగా భారీ స్థాయిలో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు రాధా రంగ రాయల్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె బాలాజీ తెలిపారు. బుధవారం మేఘాలయ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATHAM
G.O.P.No.26/2025
(In the matter of Appointment of guardian to the of the minor child PARUVADA SANTHI PRIYA, Aged 10 years and property)

Between:
Smt. Paruvada Sandhya Rani ...Petitioner
And
NIL ...Respondent

GENERAL NOTICE

The Petitioner is the mother to the minor daughter Kumari: PARUVADA SANTHI PRIYA and she filed an applicaton to appoint as guardian to the minot petitioner and her half share schedule property and the same is posted to 24-12-2025 for appearance. If any body having objection please attend before the above Honourable court at 10-30 A.M., on 24-12-2025 in person or through your advocate with out fail, otherwise the matter will be decided in your absence.

SCHEDULE

The site measuring 46-40 Square yards being undivided and unspecified share out of the Total extent of 371-25 square yards together with Flat No.D-1, with the total buildup area of 1050 SFT in Third Floor with Car Parking mearing area 100 SFT in S.G.V.Paradise, in Plot No.MIG- 82 of K.L.Rao Nagar, VUDA Layout, in Survey No.64/10B of Peda Gantyada Village, within the limits of Greater Visakhapatnam Municipal Corporation Limits, Visakhapatnam with the following boundaries;
East : Plot No.MIG-81, **South :** Plot No.MIG-725 Part and 73 Part **West :** Plot No.MIG-83, North: 30-0" feet Road
Flat No-D-1 boundaries in 3rd Floor
East : Open Space, South: Common Corridor, Staircase and lift later Flat No.D-2 **West :** Open Space. North: Open Space

J.A.NAIDU, Advocate &
Addl. PUBLIC PROSECUTOR
Visakhapatnam-02.
Mobile : 94404 28782, 77022 57730
Visakhapatnam,
Date:01-12-2025.

IN THE COURT OF THE MACT CUM XIV ADDL.CHIEF JUDGE CITY CIVIL COURT AT ::HYDERABAD, TELANGANA
O.P.No.1481 OF 2025

Between:
Koppu Ramana & Another ...Petitioners
AND
P Pradeep Varma & Another ...Respondents

To,.
1. P.Pradeep Varma S/O: Bhagavan Narayana Raju Age: 40 Years, Occ: Car Owner Cum Driver R/O: 23-167, Vepagunta, Visakhapatnam Pendurthi Vishakapatnam 530047 ...R1

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M. V Act.

Please take notice that the above O.P. stands posted to **24-12-2025** for your appearance, you are required to appear before Hon'ble Court at **10:30** am on the above date either in person or through an advocate, failing which the matter will be decided exparte

// BY ORDER OF THE COURT//

C. SATISH KUMAR REDDY
ADVOCATE
Plot No: 36/1#3-125/36
Shanthinagar Colony, Uppal, Hyderabad-39
Cell: 9440039530

మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.26/2017 O.S.184/2012

Between : **Eetamsetty Ramakrishna** .OHR/ Plaintiff
and
Garapati Thrinadh ...JDR/Defendent

వేలంపాట

పై నంబరు అమలు బాకీ/వగైరాలు రాబట్టే నిమిత్తం **JDR** తాలుకా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్థిని వేలం వేయు నిమిత్తం 29.12.2025న వాయిదా వేసియున్నారు. కావున ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈక్రింది షెడ్యూల్ ఆస్థిని వేలంలో పాడుకోదలచిన వారు ఎవరైనా సదరు వేలంలో 29.12.2025న ఉదయం 10.30 ని॥లకు పై కోర్టులో హాజరు అయి వేలంలో పాల్గొని సదరు ఆస్థిని పాడుకొనవలెను.

షెడ్యూల్

విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం Sub-Registar, నర్సీపట్నం మండలం, Vacent site situated towards North side of Anakapalli Road, in S.no. 34, Ward No. 1, Block No1, near D.no. 1-1-50, of Baligattam Revenue Village In on Extent of 1428 S.9 yards or Ac 0.29 1/2 cents bounded by
East : Boundary of S.No 36
south : Boundary of S.No 36
West : Boundary of S.No. 32 and 33
North : Vacant site of chava santha kumar road
Market Value 38,55,600/-
DHR Value 10,00,000/-
Ameen Value 13,00,000/-
JDR Value Not Submitted

K.APPALANAIDU
ADVOCATE,
NARSIPATNAM

మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.33/2018 O.S.185/12

Between : **Kamireddy Govidnda** .OHR/ Plaintiff
and
Garapati thrinadh ...JDR/Defendent

వేలంపాట

పై నంబరు అమలు బాకీ/వగైరాలు రాబట్టే నిమిత్తం **JDR** తాలుకా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్థిని వేలం వేయు నిమిత్తం 29.12.2025న వాయిదా వేసియున్నారు. కావున ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈక్రింది షెడ్యూల్ ఆస్థిని వేలంలో పాడుకోదలచిన వారు ఎవరైనా సదరు వేలంలో 29.12.2025న ఉదయం 10.30 ని॥లకు పై కోర్టులో హాజరు అయి వేలంలో పాల్గొని సదరు ఆస్థిని పాడుకొనవలెను.

షెడ్యూల్

Visakhapatnam District, Narsipatnam Sub-Registery Narsipatnam Mandal Vacent site situated towards North of Anakapalli Road, Baligattam Revenue S.No.34 ward No 1, Block No1 in a Extant of 1428 S.9 yards or Ac 0.29 1/2 cents bounded by
East : Boundary of S.No 36
south : Boundary of S.No 36
West : Boundary of S.No. 32 and 33
North : Vacant siteof chava santha kumar and road
Market Value 38,55,600/-
Ameen Value 13,00,000/-
DHR Value 10,00,000/-
JDR Value Net Submtted

K.APPALANAIDU
ADVOCATE, NARSIPATNAM

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS NO 204/2025

మధ్యలో :
కొచ్చెర్ల శ్రీహర్ష ...వాది
మరియు
ఆచంట వెంకటరత్నం ...ప్రతివాది

To
ప్రతివాది :–
ఆచంట వెంకటరత్నం, తండ్రి రామచంద్రరావు, హిందువు, వయస్సు 40 సం॥లు, ఫ్లాటు నెం.508, ఎ2–బ్లాక్, వైశాఖి స్కైలైను అపార్టుమెంట్, గీతం కాలేజీ రోడ్డు, ఎండాడ – 530045, విశాఖపట్నం జిల్లా.

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టుద్వారా పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసులు జారీచేయు నిమిత్తము తేది 26.12.2025కు వాయిదా వేసి మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదీన ఉదయం 10:30 నిఎలకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గానీ, లేదా ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియపరచు కొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున దావాను విచారించి తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది 26.12.2025
ఒంగోలు,
తేది: 09-12-2025.

ఇట్లు
పొదిలి శ్రీనివాసులు,
న్యాయవాది, రూం నెం.11, ఎ–బ్లాక్,
న్యాయవాది సదన్, జిల్లా కోర్టు ప్రాంగణం,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్: 9440660695.

ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు జిల్లా విద్యార్థులు

ప్రజాశక్తి - యంత్రాంగం

సాత్విక్

మధురవాడ : పల్నాడులో జరిగిన ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లో చంద్రంపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి సాత్విక్ స్వర్ణపతకం సాధించారు. రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబరిచిన సాత్విక్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ములుగు వెంకటరావు తెలిపారు. సాత్విక్‌ను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు అభినందించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు లలిత్ కుమార్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి పోటీల్లో కూడా సాత్విక్ అత్యుత్తమంగా రాణించి గొప్ప విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

ఫుట్‌బాల్ పోటీలకు కార్తీక్

కార్తీక్

భీమునిపట్నం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు తమ పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థి చేట్ల కార్తీక్ ఎంపికైనట్లు సన్ స్కూల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. 2026 జనవరి 12 నుంచి 16వ తేదీ వరకు హర్యానా, పాణిపట్టులో జరుగ నున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాడని పేర్కొన్నారు విద్యార్థి కార్తీక్‌ను పాఠశాలలో అభినందించారు.

పోతిన వెంకటరత్నం సేవలు మరువలేనివి

ప్రజాశక్తి -మధురవాడ : పోతిన వెంకటరత్నం సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. మిథిలాపురి వుడా రోడ్డు పిలకవానిపాలెంలో పోతిన వెంకటరత్నం పెద్దకర్మ బుధవారం నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో పాటు 14 గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వెంకటరత్నం సేవలను గుర్తు చేసుకొని నివాళులర్పించారు. వెంకటరత్నం మృతితో తమ ఇల్లు మూగబోయిందని ఆమె కుమారులు పోతిన నరసింహనాయుడు, పోతిన నగేష్, కోడళ్లు రమణి ప్రియ, హాసని పేర్కొన్నారు. పోతిన వెంకటరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

13న లోక్ అదాలత్

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఈ నెల 13వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి.సౌజన్య బుధవారం ఒక ప్రకటనలో కక్షిదారులను కోరారు. పెండింగ్‌లో ఉన్న, రాజీకి అవకాశం ఉన్న, క్రిమినల్ కాంపౌండ్‌బుల్, ట్రాఫిక్, ట్రాఫిక్ చలానా కేసులను పరిష్కరించు కోవడానికి లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని కోరారు.

రంగూరి అమ్మాజమ్మ మృతి

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస సత్యసాయి సంస్థ వ్యవస్థాపకురాలు రంగూరి అమ్మజమ్మ (87) అనారోగ్యంతో బుధవారం ఆమె నివాసంలో మృతిచెందారు. 1950 సంవత్సరంలో ఆమె పుట్టపర్తి వెళ్లి స్వామితో నేరుగా మాట్లాడే వారు. ఏటా సత్య సాయి దర్శనం చేసుకొని, సేవా కార్యక్రమాలలో పాల్గొనేవారు. చిట్టివలస ప్రాంతంలో సత్యసాయి సేవ ఘనంగా నిర్వహించేవారు. పలువురు ప్రముఖులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

నేడు పశు వైద్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఆనందపురం: ఆనందపురం మండల సముదాయంలో ఉన్న పశు వైద్య కేంద్రం పాత భవనం శిథిలావస్థలో ఉండటంతో, దానిని తొలగించి అదే స్థలంలో దివీస్ లేబొరేటరీస్ సౌజన్యంతో రూ.38.52 లక్షలతో నూతన భవనాన్ని నిర్మించారు. ఈ భవనం పూర్తిగా సిద్ధం కావడంతో గురువారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభిస్తున్నారు.

పాత భవనం దుస్థితిని పశు వైద్యాధికారులు దివీస్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆ సంస్థ కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. బోరు, మోటార్ వంటి అవసరమైన సౌకర్యాలతో కొత్త భవనాన్ని నిర్మించారు. ఈ భవన నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా పశు వైద్య సిబ్బంది వేములవలస పాత పంచాయతీ కార్యాలయంలో తాత్కాలికంగా సేవలు అందిస్తున్నారు. ఈ కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ సంతోష్, అసిస్టెంట్ వైద్యాధికారి, ముగ్గురు గోపాలమిత్రులు విధులు నిర్వహిస్తున్నారు. నూతన భవనం ప్రారంభం అవుతుండటంతో దివీస్ సంస్థకు, సహకరించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆనందపురంలో దివీస్ నిర్మించిన పశువైద్యశాల

టేబుల్ టెన్నిస్‌లో గుల్బర్గాపై ఎయు జట్టు విజయం

టేబుల్ టెన్నిస్ పోటీల్లో తలపడుతున్న విద్యార్థినులు

ప్రజాశక్తి-మధురవాడ : అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్ టెన్నిస్ (టి.టి) పోటీలలో రెండవ రోజైన బుధవారం గుల్బర్గా విశ్వవిద్యాలయం (కర్ణాటక) జట్టుపై ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు 0–3 స్కోర్‌తో ఘన విజయం సాధించింది. మంగళూరు విశ్వవిద్యాలయం (కర్ణాటక) జట్టుపై డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జట్టు 3–0 స్కోరుతో విజయం సాధించింది. బుధవారం నాటి పోటీలలో కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల విశ్వవిద్యాలయాలు అత్యుత్తమ ప్రతిభను చాటాయి. హోరాహోరీగా జరిగిన ఈ పోటీలలో అధిక శాతం జట్లు 3–0, 3–1 స్కోర్‌తో విజయాలను నమోదు చేయడం విశేషం. ఈ నెల 11వ తేదీన జరిగే ఫైనల్స్ పోటీలలో ఎంపికయ్యే విజేతలు తెలంగాణాలోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే ఎఐయు అఖిల భారత మహిళల టిటి ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధిస్తారని గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరక్టర్ ఎన్.శ్రీనివాస్ తెలిపారు. పోటీలలో క్రీడాకారిణులు అత్యున్నత స్థాయి ప్రతిభను కనబరుస్తున్నారని, పోటీలకు సాంకేతిక సహకారాన్ని అందిస్తున్న విశాఖపట్నం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ డివిఎస్‌వై.శర్మ తెలిపారు.

పరీక్ష పే చర్చపై అవగాహన

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష పే చర్చపై బుధవారం విద్యార్థులకు డైట్ అధ్యాపకులు అవగాహన కల్పించారు. డైట్ అధ్యాపకులు ఎస్‌కె అల్లా ఉద్దీన్, ఎం.వెంకటరమణ తదితరులు హాజరై జీవన నైపుణ్యాలు, పరీక్ష సన్నద్ధత, కెరీర్ గైడెన్స్, నచ్చిన థీమ్‌కు సంబంధించి అవగాహన కల్పించారు. భారత ప్రధాన మంత్రితో మాట్లాడే అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ నెల 11వ తేదీ లోగా పరీక్ష పే చర్చ యాప్‌లో ఆన్‌లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. హెచ్‌ఎం పి.రమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోరియం సంస్థతో గీతం అవగాహన ఒప్పందం

కాస్మెటిక్ ఉత్పత్తులపై సంయుక్త పరిశోధనలు


ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ప్రతినిధులు

ప్రజాశక్తి -మధురవాడ : కాస్మెటిక్ ఉత్పత్తుల తయారీలో అంతర్జాతీయంగా పేరుపొందిన బోరియం బ్యూటీ రిటైల్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ సమక్షంలో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్, బోరియం సంస్థ వ్యవస్థాపకుడు మూలగుండం శివరామకృష్ణ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మాట్లాడుతూ, గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రూ.100 కోట్ల వ్యయంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మూర్తి ప్రయోగశాలలను ఏర్పాటుచేసి పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా పరిశోధనలను చేపడుతున్నామని వెల్లడించారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం ఆధ్వర్యంలో గీతం టెక్నాలజీ ఎనేబిలింగ్ సెంటర్ (జి–టెక్) ద్వారా పరిశోధనల ఫలితాలను పరిశ్రమలకు అందిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయి ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లో దేశంలో 33వ స్థానంలో ఉన్న గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ద్వారా రూ.2 కోట్ల విలువైన పరిశోధనలు జరుగుతున్నాయని, బోరియం సంస్థ, స్కూల్ ఆఫ్ ఫార్మశీల భాగస్వామ్యంలో ఉపయుక్తమైన పరిశోధనలు చేపట్టాలని సూచించారు. బోరియం సంస్థ వ్యవస్థాపకుడు మూలగుండం శివరామకృష్ణ మాట్లాడుతూ, సౌందర్య సాధనాలలో ఉపయోగించే మూల పదార్థాల కోసం ఇతర దేశాలపై అధికంగా ఆధారపడుతున్నామని, ఆ పరిస్థితిని మార్చుచేసి కొత్త తరం ఉత్పత్తులను దేశీయంగా తయారు చేయడం లక్ష్యంగా గీతం విశ్వవిద్యాలయంతో సంయుక్త అధ్యయనాలు చేపడతామన్నారు. నానోస్ట్రక్చర్డ్ లిపిడ్ కెరీర్స్ (ఎన్‌ఎల్‌సి)లపై జరిపే అధ్యయనాలు ద్వారా రానున్న మూడేళ్లలో గీతం సహకారంతో 30కి పైగా పేటెంట్‌లను రిజిస్టర్ చేయాలన్నది తమ ప్రణాళిక అని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ, బోధన, పరిశోధనల ద్వారా స్కూల్ ఆఫ్ ఫార్మశీ అధ్యాపకులు, పరిశోధకులు జాతీయ స్థాయి గుర్తింపు పొందారని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఫార్మశీ సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బస్సు ఢీకొని జింక మృతి

ప్రజాశక్తి - ఆరిలోవ : జాతీయ రహదారి ఎండాడ సమీపంలో బస్సు ఢీకొని చుక్కల జింక మృతి చెందింది. కంబాలకొండ, సీతకొండపైన ఉన్న జింకలు స్వేచ్ఛగా సంచరిస్తూ ఉంటాయి. ఎక్కువగా రాత్రి వేళల్లో ఆహారం నీటి కోసం రహదారిపైకి వస్తుంటాయి. బుధవారం ఉదయం జింక ఆకస్మాత్తుగా రావడంతో అటుగా వస్తున్న బస్సు ఢీకొట్టింది. దీనితో జింక అక్కడికక్కడే మృతిచెందింది. జింక మృతదేహాన్ని అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి 2వ వార్డు పరిధి సంగివలస మార్వెల్ రాక్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెంబర్ 316లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించింది. చిట్టివలస అగ్నిమాప సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఎటువంటి ప్రాణం నష్టమూ జరగలేదు. 90 ఫ్లాట్లు ఉన్న ఈ అపార్ట్‌మెంట్‌లో బిల్డర్ ఎటువంటి అగ్నిమాపక నిబంధనలు పాటించలేదు. ఈ ప్రమాదం జరిగినప్పుడు ఫ్లాట్ యజమాని 11 ఏళ్ల కుమారుడు మాత్రమే ఇంట్లో ఉన్నాడు. వాషింగ్ మెషిన్ ఆన్ చేసి వెళ్లిపోవడం వలన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి ప్రమాదం జరిగిందని అభిప్రాయపడుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి-ఉక్కునగరం : అగనంపూడి ట్రాఫిక్ సిగ్నల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. మాకవరపాలేనికి చెందిన రత్నకుమారి సెవెన్ హిల్స్ హాస్పిటల్‌కు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో బుధవారం అగనంపూడి ట్రాఫిక్ సిగ్నల్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఆమె కాళ్లపై నుంచి వాహనం వెళ్లిపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదుచేసి మెరుగైన చికిత్స కోసం ఆమెను ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

కెజిబివి బాలిక గర్భవతి ఘటనలో.. యువకునిపై పోస్కో కేసు - ప్రత్యేకాధికారిణి సస్పెన్షన్

ప్రజాశక్తి-గొలుగొండ : గొలుగొండ కస్తూర్బా పాఠశాల విద్యార్థిని గర్భం దాల్చిన ఘటనపై బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కొత్త ఎల్లవరం పంచాయతీ జిల్లేడుపూడి గ్రామానికి చెందిన సతీష్ అనే వ్యక్తిపై గొలుగొండ పోలీస్‌స్టేషన్లో పోస్కో కేసు నమోదు చేశారు. పాఠశాలలో విధి నిర్వహణలో అలసత్వం వహించిన కస్తూర్బా ప్రత్యేక అధికారి సుధను కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారు.

కెజిబివిని సందర్శించిన ఎంపిపి

: గొలుగొండ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బాలిక గర్భం దాల్చిన విషయం మీడియాలో కథనాలు రావడంతో ఎంపిపి గజ్జలపు మణికుమారి, జిల్లా ఛైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి జమిమాతో కలిసి బుధవారం పాఠశాలను సందర్శించారు. జరిగిన సంఘటనపై వివరాలు సేకరించారు. పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

500 కిలోల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి- రోలుగుంట: మండలంలోని జె.నాయుడుపాలెంలో అక్రమంగా నిల్వ ఉంచిన 500 కేజీల రేషన్ బియ్యాన్ని తహశీల్దార్ నాగమ్మ బుధవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. ఆర్ఐ రామ్మూర్తితో కలిసి బియ్యం నిల్వ చేసిన స్థలాన్ని పరిశీలించారు. అక్రమ నిల్వలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు.

బైకు చోరీ కేసులో ఒకరు అరెస్ట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలోని డిఎల్ఎక్స్ బాయ్స్ హాస్టల్‌లో జరిగిన మోటార్ బైకు చోరీ కేసును పోలీసులు ఛేదించారు. నిందితుడిని అరెస్టు చేశారు. కేసు వివరాలను ద్వారకా సబ్ డివిజన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ వి.చక్రధరరావు బుధవారం వెల్లడించారు. రాపిడో డెలివరీ బాయ్ నమ్మి చంద్రశేఖర్ మోటార్ బైకును హాస్టల్ ముందు పార్క్ చేశాడు. నవంబర్ 24న అది చోరీకి గురైంది. విచారణలో బాధితుని పక్క బెడ్‌లో నిద్రిస్తున్న ఎరుబండి రాజ్ దొంగిలించినట్టు తేలింది. బాధితుని బ్యాక్ ప్యాక్ నుండి తాళాలు తీసి మోటారు బైకుతో పరారైనట్టు పోలీసులు తెలిపారు. అదే సమయంలో బాధితుని ఫోన్ పే ద్వారా రాజ్ హాస్టల్ ఫీజునూ చెల్లించాడు. సాంకేతిక పరిజ్ఞానంతో అతడిని వెంకోజీపాలెం జంక్షన్ వద్ద పట్టుకున్నారు. వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

కోర్టు క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు

కోర్టు క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి- లీగల్ : విశాఖ జిల్లా ప్రధాన జిల్లా న్యాయస్థానం, న్యాయస్థానాల సముదాయ ప్రాంగణంలో బుధవారం కోర్టు క్యాంటీన్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు ప్రారంభించారు. గత ఐదారేళ్లుగా కోర్టు క్యాంటీన్ మూతపడటంతో జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎంకె.శ్రీనివాస్ చొరవ తీసుకుని పున్ణ ప్రారంభించడానికి ఎంతగానో కృషి చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి హైకోర్టు అనుమతి తీసుకొని బుధవారం ప్రారంభించారు. ఈ క్యాంటీన్లో న్యాయవాదులు ఆహారం తీసుకొనుటకు ప్రత్యేక గదిని కేటాయించారు. కోర్టులకు వచ్చిన కక్షిదారులకు, ఇతర అధికారులకు, న్యాయవాద గుమస్తాలకు ఉపయోగకరంగా ఈ క్యాంటీన్ ఉంటుందని జిల్లా న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్.నాయుడు అభిప్రాయపడ్డారు.

కొత్త న్యాయస్థానాలకు కాలి బాట ర్యాంపు

పాత న్యాయస్థానాల భవనాల నుండి టెన్ కోర్ట్స్ నూతన భవనానికి అనుసంధానిస్తూ ఏర్పాటుచేసిన ర్యాంపును జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు బుధవారం ప్రారంభించారు.

చెరుకూరి శశికళకు నివాళి

ప్రజాశక్తి- విశాఖపట్నం : విశాఖ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ మేనేజర్ డైరెక్టర్ సిహెచ్.దీపక్ తేజ్ భార్య చెరుకూరి శశికళకు పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు బుధవారం నివాళులర్పించారు. మధురవాడ కొమ్మాది జంక్షన్ శాంతినగర్ కాలనీలో విశాఖ స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ సిహెచ్ మురళీకృష్ణ, భార్య సుగుణవతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ ఏకైక కుమారుడు సిహెచ్ దీపక్ తేజ్ భార్య శశికళ మరణంతో కుటుంబమంతా దుఃఖంలో మునిగిపోయిందన్నారు. శశికళకు తమ కుమారునితో పెళ్లయి రెండో సంవత్సరంలో అడుగు పెట్టేలోపే మృతిచెందిందని తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పాత్రుడికి సత్కారం

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసినందుకు కృతజ్ఞతగా 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడును కెవిఎల్.రావునగర్‌లోని హనుమాన్ టవర్స్ నివాసితులు ఘనంగా సత్కరించారు. కాలనీలో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహపాత్రుడు మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో ఆయా కాలనీల ప్రజలు అనేక సమస్యలను తన దృష్టికి తెచ్చారని, వాటిని దశలవారీగా పూర్తి చేయగలిగామని చెప్పారు. సత్కారాలు కన్నా అభివృద్ధి, సంక్షేమమే తనకు ముఖ్యమన్నారు. ప్రజలు కోరుకున్న అభివృద్ధిని పూర్తి స్థాయిలో చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

బాల్యవివాహ ముక్తి భారత్‌పై అవగాహన

ప్రజాశక్తి-యంత్రాంగం

ఆనందపురం: ఆనందపురం మండలంలోని కెజిబివి, గర్ల్స్ కాలేజ్, అంగన్‌వాడీ సెంటర్లలో బుధవారం బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమాలు నిర్వహించారు. బాల్యవివాహ నిరోధక చట్టం గురించి విద్యార్థినులు, మహిళలకు అవగాహన కల్పించారు. సమగ్ర బాలల పరిరక్షణ పథకం వన్ స్టాప్ సెంటర్ సేవలు, మహిళల హెల్ప్ లైన్ నెంబర్ - 181, చైల్డ్ హెల్ప్ లైన్ -1098, డొమెస్టిక్ వయలెన్స్ యాక్ట్ ప్రీ-మారిటల్ కౌన్సిలింగ్, టెల్ మనస్, పోక్సో చట్టం -2012 అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.శిరీష, పిఇ బి.మమత, వన్ స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ మాలతి, కెజిబివి ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని రేవిడి గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలనపై ర్యాలీ నిర్వహించారు. రేవిడి సచివాలయం నుంచి చేపట్టిన ర్యాలీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ముగించారు. అక్కడ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కెవి.రామలక్ష్మి, రూపాకుల రవికుమార్ పాల్గొన్నారు.

ఎస్‌జిటి నుంచి డిఇఒగా...

భీమిలి డైట్ ప్రధానాచార్యులు సుధాకర్ అంచలంచెల ప్రస్థానం

ప్రజాశక్తి -భీమునిపట్నం : ప్రస్తుతం భీమిలి ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్) ప్రధానాచార్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎల్.సుధాకర్‌కు కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు అదే జిల్లా డిఇఒగా ఎఫ్ఎసి విధులు నిర్వర్తిస్తున్న ఎస్.శ్యాముల్‌ను అధికారికంగా బాధ్యతల నుంచి రిలీవ్ చేస్తున్నట్లు పాఠశాల విద్యా విభాగం కార్యదర్శి కోన శశిధర్ పేర్కొన్నారు.

అంచలంచెల ప్రస్థానం..

మధ్యతరగతి కుటుంబానికి చెందిన సుధాకర్ 1995లో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి)గా తొలుత ఉమ్మడి విశాఖ జిల్లా అరకువేలి, తిరగాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఒండేళ్ల పాటు అక్కడ పనిచేసిన సుధాకర్ 1997 నుంచి 2003 వరకు విశాఖ జిల్లా నడుపూరు జెడ్‌పి హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా (గణితం) పనిచేశారు. 2003 నుంచి 2006 వరకు అరకువేలి టిటిఐ (టీచర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్)లో గణిత ఉపన్యాసకులుగా చేశారు. 2007 నుంచి 2010 వరకు శ్రీకాకుళం జిల్లా ఒమరవిల్లి ప్రభుత్వ డైట్‌లో అధ్యాపకునిగా, 2010 నుంచి ఏడాది పాటు శ్రీకాకుళం జిల్లా సమగ్ర శిక్ష, కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారిగా, 2011 నుంచి 2017 వరకు ప్రభుత్వ డైట్‌లో గణిత ఉపన్యాసకునిగా, 2017 నుంచి 2020 వరకు శ్రీకాకుళం జిల్లా ఒమరవిల్లి ప్రభుత్వ డైట్‌లో గణిత ఉపన్యాసకునిగా, 2020లో భీమిలి ప్రభుత్వ డైట్ గణిత ఉపన్యాసకులుగా, 2023 నుంచి ఏడాది పాటు ఇదే డైట్‌లో సీనియర్ ఉపన్యాస కులుగా, 2024 నుంచి 2025 డిసెంబర్ 9 వరకు ప్రిన్సిపల్‌గా పనిచేశారు. ప్రభుత్వ ఉద్యోగంలో ప్రవేశానికి ముందు 1991 నుంచి 1994 వరకు హిందూస్తాన్ షిప్‌యార్డు ఎయిడెడ్ హైస్కూల్‌లో ఉపాధ్యాయునిగా, విశాఖ పోర్ట్ ట్రస్ట్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో గణిత అధ్యాపకునిగా పనిచేశారు. ఈయన పనిచేసిన ప్రతి చోటా సంబంధిత శాఖల ఉన్నతాధికారుల మన్ననలతో పాటు విద్యార్థులు, చాత్రోపాధ్యాయుల అభిమానాన్ని చూరగొంటు న్నారు.

రోడ్లు, కాలువల విస్తరణకు శంకుస్థాపన

కణితి హైస్కూల్ సుందరీకరణ పనులకు శ్రీకారం

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పల్లా, ఎమ్మెల్సీ చిరంజీవిరావు

ప్రజాశక్తి-ఉక్కునగరం : జివిఎంసి 87వ వార్డు పరిధిలో సుమారు రూ.7 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్లు, కాలువల విస్తరణ పనులకు గాంధీ బొమ్మ సెంటర్లో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుతో కలిసి స్థానిక కార్పొరేటర్ బోండా జగన్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. రూ.78 లక్షల వ్యయంతో నిర్మితమయ్యే కణితి హైస్కూల్ భవనం సుందరీకరణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుకు అమ్మ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిధులు వెచ్చించడంలో ప్రభుత్వం వెనుకడదని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులందరినీ విధుల్లోకి తీసుకునేందుకు సమగ్రంగా చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు కోగంటి లెనిన్, దీప్తి, డిఇఒ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మద్ది పాల సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మద్ది ఎంపిఐ పాల సంఘం ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలచేశారు. సొసైటీ భవనంలో ఈ నెల 9వ తేదీన నోటీస్ బోర్డులో నోటిఫికేషన్ ఏర్పాటుచేశారు. ఈ నెల 16వ తేదీన ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామినేషన్ల స్వీకరణ, అదే రోజు మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. పాలకవర్గం అధ్యక్ష ఎన్నిక ఈ నెల 19న 9 నుండి 1:00 గంట వరకు జరుగుతుందని పేర్కొన్నారు. నామినేషన్ ఫీజు ఒక్కొక్కరికి రూ.3 వేలు చొప్పున చెల్లించాలని తెలిపారు. 10 డైరెక్టర్ స్థానాల్లో పోటీ చేయాలని పేర్కొన్నారు. 2024–25 సంవత్సరంలో 180 రోజులు లేదా 180 లీటర్లు పాలుపోసి ఉన్న వారే పోటీలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు.

పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి : గంటా

ప్రజాశక్తి -భీమునిపట్నం : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలకు చెందిన పార్టీ ముఖ్య నేతలతో బుధవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయడం ద్వారా స్థానిక ఎన్నికల్లో విజయం ఏకపక్షంగా ఉంటుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో జరిగిన పలు అభివృద్ధి పనులపై ఆరా తీశారు. కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీ భవ, ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, వాహన మిత్ర వంటి సంక్షేమ పథకాల ద్వారా కొంత మందికి లబ్ధి చేకూరలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి సభ్యులు గాడు వెంకటప్పుడు, భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల పార్టీ అధ్యక్షులు సరగడ అప్పారావు, టి.అప్పారావు, కోరాడ రమణ, నాయకులు చిక్కాల విజయ్‌బాబు, డిఎఎస్.రాజు, కె.దామోదరరావు, కె.నగేష్‌కుమార్, కె.లీలావతి తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ నిర్వహించిన గంటా

స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో మండల పరిషత్, జోనల్ కార్యాలయంలోఎక్కడ వీలుంటే అక్కడ ప్రతి సోమవారం గ్రీవెన్స్‌లో పాల్గొంటానని, ఎప్పుడైనా సమయం కుదరకుంటే మంగళవారం నుంచి శుక్ర వారం మధ్యలో ఒక రోజు గ్రీవెన్స్ నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, జల జీవన్ మిషన్ పథకం కింద మంజూరైన పనులను త్వరగా పూర్తి చేయాలని, సిమెంట్ కాల్వలు నిర్మించాలని తదితర సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పైలా రామారావు, జోనల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మానవహక్కుల దినోత్సవం

ప్రజాశక్తి -యంత్రాంగం

మానవ హక్కుల దినోత్సవాన్ని బుధవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

తగరపువలస : చిట్టివలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాథమిక హక్కుల గురించి విద్యార్థులకు ప్రిన్సిపల్ వివరించారు. హక్కులను పరిరక్షించుకోవడం మన బాధ్యత అన్నారు. అనంతరం డాక్టర్ కె.సోమశేఖర్‌ను ప్రిన్సిపల్ శ్రీవాణి సత్కరించారు.

గాజువాక : గాజువాక చైతన్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యాన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. చైతన్య మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమహలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థినీ సమాజం పట్ల గౌరవంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కామేశ్వరి, ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మి, పావని, సంతోషి పాల్గొన్నారు.

పెందుర్తి : మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఇండో హ్యూమన్ రైట్స్ కేర్ (ఐహెచ్ఆర్‌సి) నేషనల్ చైర్మన్ ఆర్ ప్రసాదరావు ఆధ్వర్యంలో నాయుడు తోట నుండి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు పక్కన ఉన్న నిరు పేద నిరాశ్రయులకు భోజనం, మంచినీరు అందజేశారు. జిల్లాలో అనేక ప్రాంతాలలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రటరీ పిఎస్.రాజు, ఆర్.ఇషిత, విజయ, ఎం.అప్పారావు పాల్గొన్నారు.

యలమంచిలి టౌన్ : పట్టణంలోని అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సముదాయంలో యలమంచిలి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.రమేష్ ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరికీ సహజంగా లభించే హక్కులపై తెలియజేశారు. కార్యక్రమంలో బార్ సెక్రటరీ ఎల్‌వి రామకృష్ణరావు, బార్ అసోసియేషన్ సభ్యులు, ప్యానల్ లాయర్స్, పారా లీగల్ వాలంటీర్స్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

మాడుగుల: మానవ హక్కులపై ప్రతిఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శాస్త్రి అన్నారు. మండలంలోని సాగరం కాలనీలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ హక్కులు కాపాడడంలో వివిధ సంస్థల కృషిని వివరించారు. సైబర్ నేరాలు కూడా మానవహక్కుల ఉల్లంఘన కిందకు వస్తాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

అనకాపల్లి : అనకాపల్లి డైట్ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు మాట్లాడారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ కే సుజాత, డాక్టర్ ఏఎస్ఎల్‌కె గోపాలమ్మ ఏ కిరణ్ కుమార్, ఏపీఓవ శంకర్రావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుండి మినహాయించాలి

యుటిఎఫ్ ఆధ్వర్యాన నిరసనలు, వినతులు

అనకాపల్లి ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న టీచర్లు

ప్రజాశక్తి-అనకాపల్లి

ఇన్ సర్వీసు ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని కోరుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యాన బుధవారం సాయంత్రం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆర్‌డిఒ షేక్ ఆయిషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మీ మాట్లాడుతూ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)ను 2010లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, 2010 తర్వాత ప్రకటించిన అన్ని డీఎస్సీలలో టెట్ పరీక్షలు కూడా కలిపి నిర్వహించారని తెలిపారు. 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ రాసుకునే అవకాశం లేదన్నారు. కాని ఇటీవల సుప్రీంకోర్టు ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష పాస్ అవ్వాలని ఆదేశించిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా లక్షల మంది ఉపాధ్యాయుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా ప్రభుత్వం పార్లమెంటుకు లెటర్ రాసి పార్లమెంట్లో చట్ట సవరణ చేసే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. టెట్ నుండి మినహాయింపు ఇచ్చేవరకు జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉద్యమాలు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జిఎస్ ప్రకాష్, నడిగట్ల శేషు కుమార్, ఎస్ఎస్ నాగమణి, చింతాడ వెంకటరమణ, మామిడి బాబురావు, రేబాక రవి, శంకర్, సత్యవేణి, రఘూన్సీ, కిషోర్, శివశ్రీ, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చోడవరం : టెట్ పరీక్షను సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయించాలని కోరుతూ స్థానిక తహశీల్దారు ఎ.రామారావుకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయ్, నాయకులు రొంగలి అక్కునాయుడు, చైతన్య శీల, సరగడం జగ్గారావు, రామచంద్రరావు, కుదర కామరాజు, సత్తిబాబు, అప్పారావు, శాంతిదేవి ప్రకాష్, దేవుడు, జీవన్, ఉమామహేష్ పాల్గొన్నారు.

పాయకరావుపేట : టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు

పాయకరావుపేటలో...

బుధవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కెఎస్ఆర్‌కె.రాజు, కట్టా లోవరాజు, శ్రీరామచంద్రమూర్తి, డి ఐజాక్, లక్ష్మణరావు, డిజెఎన్‌జె.ప్రసూనాంబ, అపర్ణ, సూరిబాబు, డి అప్పారావు, చంటి, నాగరాజు, జెవిఎన్‌పి.రాజేష్, గోపాలరావు, ఫణికుమార్, ప్రసాదరావు, వరప్రసాద్, నాగేశ్వరరావు, రాములమ్మ, కట్టా శ్రీను, గర్లంక సతీష్ పాల్గొన్నారు.

అచ్యుతాపురం : టెట్ నుండి మినహాయింపు కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు

అచ్యుతాపురంలో వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నేతలు

అచ్యుతాపురంలో నిరసన తెలియజేశారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆర్ రవికుమార్, మారిశెట్టి వెంకట అప్పారావు, మహిమరావు, గణేష్, సలీం, కొండబాబు, అరుణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

నక్కపల్లి : సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్స్ నిర్వహించాలని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల తరపున రివ్యూ పిటిషన్ వేయాలని యుటిఎఫ్ మండల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దార్ నరసింహమూర్తికి యుటిఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేసారు.కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు గారా రాజబాబు, ప్రధాన కార్యదర్శి కళింగ సతీష్, గౌరవ అధ్యక్షులు డి ఆర్ కే శాస్త్రి, సహాధ్యక్షులు ఆర్ చిరంజీవి, జిల్లా గౌరవాధ్యక్షులు పంపన బోయిన వెంకట్రావు, జకీర్ అలీ, సత్యనారాయణ, నానాజీ, శ్రీకాంత్, దేవానంద్ తదితర నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెందుర్తి : ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో వెంటనే రివ్యూ పిటిషన్ వేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం పెందుర్తిలో నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోయుటిఎఫ్ విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్.అంబేద్కర్, కార్యదర్శులు చుక్క సత్యం, వంగా రామలక్ష్మి, పూర్వ సహధ్యక్షులు రొంగలి ఉమ, మండల అధ్యక్షులు అప్పలరాము, నాయకులు పట్నాల తమ్మారావు, గుమ్మాల గోవింద్, అవతారం తదితరులు పాల్గొన్నారు.

చోడవరంలో...

నక్కపల్లిలో నిరసన తెలుపుతున్న దృశ్యం

పెందుర్తిలో..

నిల్వ ఉన్న మురుగునీటిని పరిశీలిస్తున్న ఐద్వా నేతలు, మహిళలు

మోసయ్యపేటలో డ్రెయినేజీలు నిర్మించాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని మోసయ్యపేట గ్రామంలో మురుగు కాలువలు నిర్మించి గ్రామస్తులను మురికి నీటి నుండి విముక్తులను చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోసయ్యపేట గ్రామంలో బుధవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ గ్రామంలో కాలు పెట్టడానికి వీలులేని విధంగా మురుగనీరు ప్రవహిస్తుందని చెప్పారు. గ్రామస్తులు అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెదజల్లుతున్న దుర్గంధం, దోమలతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. తక్షణం గ్రామంలో మురుగునీటి కాలువలు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆర్ లక్ష్మి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని గొండుపాలెం-రొంగలినాయుడు పాలెం రోడ్డుకు కోటి 68 లక్షలు రూపాయలు నిధులు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నుంచి మంజూరైనట్లు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3.174 కిలోమీటర్ల మేర రోడ్డు పొడవు ఉందని ఎప్పటినుంచో గోతుకులమయమైఉన్నందున ప్రజల ఇబ్బందులు గుర్తించి ఈ నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

లింగ నిర్ధారణ వీర్యంతో రైతులకు మేలు

ప్రజాశక్తి-కె.కోటపాడు : లింగ నిర్ధారణ వీర్యం వలన రైతులకు ఎంతో మేలు కలుగుతుందని, లింగ నిర్ధారణ వీర్యం వేసిన పశువులకు ఆడ దూడలు పుడతాయని పశు వర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. స్థానిక పశువర్ధక శాఖ కార్యాలయంలో బుధవారం పశు వైద్యులు, ఏహెచ్‌ఏలు, పార సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. స్వరాంధ్ర కేపిఐ టార్గెట్లు, పాలు, మాంసం, గుడ్లు ఉత్పత్తిపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో చౌడువాడ పశువైద్య అధికారి ఎర్రి నాయుడు, కొరువాడ పశువైద్యాధికారి సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైల వర్ధంతి

ప్రజాశక్తి-పరవాడ : మాజీ శాసనసభ్యులు పైల అప్పలనాయుడు 21వ వర్ధంతి కార్యక్రమం పరవాడ సంత బయలు వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, పరవాడ మాజీ సర్పంచ్ పైల అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ముఖ్య అతిథిగా హాజరై అప్పలనాయుడు కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ పరవాడ ప్రాంత అభివృద్ధికి పైల అప్పలనాయుడు చేసిన సేవలు మరువలేనివన్నారు. వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి, మండల పరిషత్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో రొట్టెలు, పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి, జడ్పీటీసీ పీఎస్ రాజు, వైసీపీ నాయకులు గండి రవికుమార్, బైలపూడి భగవాన్ జైరామ్, కోన రామారావు, చుక్క రామునాయుడు, వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూసి అప్పలరాజు, పైల సత్యనారాయణ పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.



పైల అప్పలనాయుడుకు నివాళులర్పిస్తున్న అదీప్ రాజ్ తదితరులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచి దాడి ఎరుకునాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు రాజి నారాయణమూర్తి (నాని) బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యవర్తులు, దళారులు లేకున్నా ప్రభుత్వ కొనుగోలు కేంద్ర వద్ద ధాన్యం అమ్ముకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరపతి సంఘం ముఖ్య కార్యనిర్వాహక అధికారి బత్తిన సత్యనారాయణమూర్తి, జనసేన మండల నాయకులు కుంచ అంజిబాబు, బోర్డు డైరెక్టర్లు గొర్లె శంకర్రావు, ఈర్లే దేవుడు బాబు, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎరుకునాయుడు, నాని

లోక్ అదాలత్‌లో పెండింగ్ చలానాల పరిష్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు, జిల్లా జడ్జి సూచనల ప్రకారం ఈనెల 13 (శనివారం) జిల్లా వ్యాప్తంగా "జాతీయ లోక్ అదాలత్" నిర్వహించడం జరుగుతుందని ఎస్‌సి తుహిన్ సిన్హా తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులు తమ వాహనాలపై ఉన్న పెండింగ్ ట్రాఫిక్ ఈ-చలానాలను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి ఒక ప్రత్యేక వెసులుబాటు కల్పించారని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలాన్లను ఈ లోక్ అదాలత్‌లో సులభంగా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. దీనివల్ల భవిష్యత్తులో కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ, సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలోని వాహనదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి, డిసెంబర్ 13వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు దగ్గరలోని పోలీస్ స్టేషన్ లేదా కోర్టులోని న్యాయ సేవా సదన్‌ను సంప్రదించాలన్నారు.

పంటలకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ధాన్యం, పత్తి మొక్కజొన్న, అరటి, తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని, కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు. సిపిఐ కార్యాలయం నుంచి ర్యాలీగా నెహ్రూ చౌక్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని నినాదాలు చేశారు. రైతుల మెడకు ఉరి వెయ్యద్దు అన్నట్లుగా మెడకు ఉరేసుకుని నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేశ్వరి, ఫణీంద్ర కుమార్, రైతు సంఘం నాయకులు కోరిబిల్లి శంకర్ రావు, సిపిఐ వివిధ మండల కార్యదర్శులు దేవుడుబాబు, రాజు, కన్నబాబు, త్రినాధ్, పోతురాజు, సత్యనారాయణ, శరగడం ప్రసాద్, వీరు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు సమస్యలు తెలుపుతున్న మహిళలు

యలమంచిలిలో 'జనవాణి'

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ తన క్యాంప్ ఆఫీసులో బుధవారం జానవాణి కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ రాజ్ శాఖ నుంచి రోడ్ల కోసం రూ.15.26 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. జానవాణికి వచ్చే ఫిర్యాదుదారులను సత్వర న్యాయం చేకూర్చే విధంగా పనిచేయాలని అధకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బొద్దపు శ్రీనివాసరావు, వూటకూటి రమేష్, కోటరు శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

డ్రైన్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎపిడి శ్రీనివాసరావు

మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణం పరిశీలన

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడి గ్రామంలో ఉపాధి హామీ నిధులతో పైలెట్‌గా నిర్మించిన మ్యాజిక్ డ్రైన్‌ను బుధవారం ఏపీడి శ్రీనివాస్ పరిశీలించారు. మ్యాజిక్ ట్రైన్ వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉపయోగాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏపీఓ వరహాలు బాబు, ఈసీ సంతోష్, టిఎ మొదకొండ తదితరులు పాల్గొన్నారు.

జీవన ఎరువులపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని జి.భీమవరం గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన జీవన ఎరువులు వినియోగంపై శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.స్వప్న, ఆత్మ ఏటీఎం పీ.రామకృష్ణ, ఉద్యానవన సహాయకులు శ్రీనివాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

దిబ్బపాలెం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని దిబ్బపాలెం గ్రామానికి ఉపాధి హామీ నిధుల నుండి రూ.45 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాంకీ మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన స్మశానం, స్కూల్స్, ఇతర సమస్యలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పీలా ఉషా అప్పారావు, టిడిపి, జనసేన నాయకులు కర్రి బాబి, చదరం నాగేశ్వరావు, గంగుపం జగదీష్, బంటి రవి, కర్ణం రాము, పాల్గొన్నారు.

కుమార్‌ను కలిసిన కృష్ణవేణి దంపతులు

ప్రజాశక్తి-దేవరాపల్లి : రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి.కుమార్ దంపతులను బుధవారం కాణిపాకం బోర్డు మెంబర్ చల్లా కృష్ణవేణి నానాజీ మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీలో కష్టపడి పని చేసేవారికి గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా కుమార్ తెలిపారు. ఈ మేరకు కుమార్ దంపతులను సత్కరించారు.

కుమార్ దంపతులను సత్కరిస్తున్న కృష్ణవేణి, నానాజీ

మొబైల్ రికవరీ మేళా

మొబైల్ రికవరీ మేళాలో పాల్గొన్న ఎస్‌పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో బుధవారం 11వ విడత "మొబైల్ రికవరీ మేళా"ను నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాల్గొని గత 2-3 నెలల కాలంలో రికవరీ చేసిన 750 మొబైల్ ఫోన్లను (విలువ సుమారు రూ.1.50 కోట్లు) సంబంధిత బాధితులకు స్వయంగా అందజేశారు. నిరంతరం శ్రమిస్తూ, సాంకేతికతను జోడించి బాధితులకు న్యాయం చేస్తున్న సైబర్ సెల్ సిఐ బెండి వెంకటరావు, ఐటీ కోర్ ఎస్సై సురేష్ బాబు, సిబ్బందిని, ప్రత్యేక సెల్ బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. హెచ్‌సి లక్ష్మీపతిరావు, పీసీలు, అనంత కళ్యాణ్, గోవిందరావు, దిలీప్ కుమార్, నరేష్, హోంగార్డులు సింహాచలం, రమేష్ కుమార్‌లకు ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ బి.వెంకటరావు, ఇతర ఇన్స్పెక్టర్లు బాల సూర్యారావు, లక్ష్మీ, రమేష్, ఐటీ కోర్ ఎస్సై బి.సురేష్ బాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఐటిఐ విద్యార్థుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఐటిఐ విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఐటిఐ జిల్లా కన్వీనర్‌కి వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి జిల్లాలో సుమారుగా 30 ప్రైవేట్ ఐటిఐ కళాశాల ఉన్నాయని, వీటిలో సరైన ల్యాబ్ సదుపాయాలు, క్వాలిఫై టీచింగ్ పేకాల్టీ లేకుండా కాలేజీలు నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ విజయ్ తెలిపారు. జిల్లాలో ఐటిఐ కాలేజీల్లో వేలకు వేల ఫీజులు వసూళ్ల చేస్తున్నారు కానీ ఆ విద్యార్థులకు సరైన వంటి విద్యను మాత్రం అందించడం లేదని పేర్కొన్నారు. ప్రాక్టికల్ ల్యాబ్స్ అక్రమంగా లేకపోవడం వలన ఆ విద్యార్థులు నైపుణ్యం కలిగిన వంటి విద్యను అందుకోలేకపోతున్నారన్నారు. దీనివలన కోర్సు పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశాలు రావడంలేదని తెలిపారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న అధికారులు స్పందించి ఐటిఐ కళాశాలపై విచారణ చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కళాశాలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున విద్యార్థులను ఐక్యం చేసుకొని కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్ర విశ్వవిద్యాలయం శత దినోత్సవ వేడుకలలో భాగంగా అనకాపల్లి దాడి వీరునాయుడు కళాశాలలో మూడు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ముగింపు వేడుకలు బుధవారం జరిగాయి. ముఖ్యఅతిథిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపకురాలు ప్రొఫెసర్ ఎం శశి, కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఎం శశి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ విభాగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా అధ్యాపకులు తమ నైపుణ్యాలను మెరుగుపరచు కోవాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ కోర్సులలో నైపుణ్యం సంపాదించి విద్యార్థులకు శిక్షణ అందించి మేటి విద్యార్థులుగా తీర్చిదిద్దాలన్నారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ సబ్జెక్టుల వారీగా ప్రత్యేక విభాగాలు అంటూ ఏమీ ఉండదని ప్రతి ఒక్కరు అన్ని రకాల కోర్సులపై అవగాహన కలిగి ఏ అంశాన్ని అయినా బోధించే విధంగా ఉండాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, వివిధ కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సిఐఎం చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-పాయకరావుపేట : పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద గల సిఐఎం చర్చిలో పాయకరావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్" ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. రాజమండ్రి దైవధ్వని మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవ పి సుభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాక్య సందేశాన్ని అందించారు. ఈసందర్భంగా రాష్ట్ర నాటక ఆకడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసి కేరీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, పెదిరెడ్డి శ్రీను, చింతకాయల రాంబాబు, మజ్జూలూరీ నారాయణరావు, ఏడిద సురేష్, వేములపూడి అప్పారావు, గొల్లపల్లి నాగు, నెలపర్తి నాగేశ్వరరావు, సీకోలు కొండబాబు పాల్గొన్నారు.

కొత్తలిలో ఇన్‌ఛార్జి ఎంపిపి పర్యటన

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : యలమంచిలి మండలం కొత్తలి గ్రామంలో మంగళవారం సాయంత్రం యలమంచిలి ఇంచార్జి ఎంపిపి రాజాన శేషు ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా రైల్వే గేట్ నుంచి ఊరి వరకూ వీధి లైట్స్ వెలగడం లేదని గ్రహించి, వెంటనే గ్రామ సెక్రటరీని రప్పించి రేపటికి వెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పట్నాల దేవా, కూటమి నాయకులు,యువత పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన లబ్ధిదారునికి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 60వేల రూపాయిల చెక్కును జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ బుధవారం వారి ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో అనకాపల్లి పట్టణ వివిధ వార్డుల కూటమి నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న జనసేన నేత రాంకీ, కూటమి నేతలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-కశింకోట : అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ డైరెక్టర్ కోట సన్నీ జేమ్స్ ఆధ్వర్యంలో కశింకోట బాలికల హైస్కూల్‌లో మానవ హక్కుల గురించి బుధవారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విజేతలకు సర్పంచ్ మంత్రి జయ రజిని, హెచ్ఎం స్వర్ణ కుమారి, కోట సన్నీ జేమ్స్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.శ్రీదేవి, టి.రేవతి, ఆచంట రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు మండల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కె.కోటపాడు : ప్రోగ్రెస్సివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పిఆర్‌టియు) కె.కోటపాడు మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దినాయుడు, రాష్ట్ర కార్యదర్శి సత్యంనాయుడు సమక్షంలో మండల శాఖ నూతన అధ్యక్షునిగా పోతల నాయుడుబాబు, ప్రధాన కార్యదర్శిగా రావాడ త్రినాధ్, గౌరవ అధ్యక్షునిగా సూరిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షునిగా గాలి సతీష్, అసోసియేటివ్ అధ్యక్షునిగా వంటాకు శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా పిల్లల రమేష్, కార్యదర్శులుగా లగుడు సత్యవతి, బోని విజయలక్ష్మి, భరతలక్ష్మీ, పి.దేముడుబాబు, పి.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్లుగా కె.ఈశ్వరరావు, సిహెచ్.కమల, జిల్లా కార్యదర్శులుగా మాడెం వరలక్ష్మి, మండల మురళీకృష్ణ, ఇమంది ప్రవీణ్, కె.అరుణ కుమారి ఎన్నికయ్యారు.

రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్రను స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఆధ్వర్యంలో అమరావతిలో కలిశారు. రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి వివరించారు. తక్షణమే నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సిరపురుపు రమేష్, గూనూరు మూలునాయుడు, సీత గణేష్, బొబ్బిలి నాయుడు టిడిపి నాయకులు సకురు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

ప్రజాశక్తి-పాయకరావుపేట : స్థానిక శ్రీప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 అరట్లకోటలో నిర్వహించిన సేవా శిబిరంతో బుధవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో మండల తహసీల్దారు ఎస్ఏ ఉమామహేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ రామకృష్ణారెడ్డి, శ్రీప్రకాష్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భానుమూర్తి, గ్రామ సర్పంచ్ పులగపూరి అప్పలనరస, ప్రోగ్రామ్ ఆఫీసర్ పి భాస్కరరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మూడో రోజుకు రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-మునగపాక : మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో కొనసాగించాలని కోరుతూ మునగపాకలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో నియోజకవర్గాన్ని విలీనం చేయడానికి నిరసిస్తూ దీక్షలు కొనసాగించారు. దీక్షా శిబిరంలో మండలంలోని నాగవరం, మల్లవరం, గొల్లలపాలెం, వాడ్రాపల్లి ప్రజలు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని వైకాపా అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ సందర్శించారు. కార్యక్రమంలో ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచ్ దిమ్మల అప్పారావు, భీశెట్టి గంగ అప్పలనాయుడు పాల్గొన్నారు.

నిరాహార దీక్ష చేస్తున్న మండల ప్రజలు

టౌన్ షిప్ ఏర్పాటుకు భూమిలివ్వం

• సిపిఎం ఆధ్వర్యాన నెల్లిపూడి రైతుల ఆందోళన

ప్రజాశక్తి- నక్కపల్లి: ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ ఏర్పాటుకు అదనంగా మళ్లీ భూములు ఇచ్చేది లేదని మండలంలోని నెల్లిపూడి గ్రామానికి చెందిన రైతులు స్పష్టం చేశారు. గురువారం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం అప్పలరాజు ఆధ్వర్యంలోనెల్లిపూడి గ్రామానికి చెందిన రైతులు తహసిల్దార్ నరసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. భూసేకరణ చేపట్టొద్దని కోరారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, మిట్టల్ స్టీల్‌ప్లాంట్ టౌన్ షిప్ ఏర్పాటుకు అదనంగా 369 ఎకరాల జిరాయితీ భూమి సేకరించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు., ఎట్టి పరిస్థితుల్లోనూ తమ భూములు ఇచ్చేది లేదని రైతులు స్పష్టం చేశారు. కొబ్బరి, మామిడి మొక్కల ఫల సాయంతో జీవనోపాధి పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఆ భూములను సేకరిస్తే తమ జీవనోపాధి ఎలాగని ప్రశ్నించారు. తరతరాలుగా భూములు నమ్ముకుని బతుకుతున్నామని, ఇపుడు పరిశ్రమల పేరుతో తమకు భూములను దూరం చేసి, ఉపాధిని హరించడం సరికాదన్నారు. తక్షణమే అదనపు భూసేకరణ నిలుపుదల చేయాలని కోరారు.

తహశీల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న నెల్లిపూడి రైతులు, సిపిఎం నేతలు

భూసేకరణను వ్యతిరేకిస్తూ నినాదాలు చేసారు. ఇప్పటికే ప్రభుత్వం ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు 2020 ఎకరాలు భూమిని సేకరించి అప్పగించిందని, ఇపుడు టౌన్ షిప్ కోసం నెల్లిపూడి రెవెన్యూలో భూసేకరణ చేపట్టేందుకు సిద్ధమవ్వడం రైతులకు అన్యాయం చేయడమేనన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులఅంగీకారం లేకుండా వారి భూముల్లో ఎవ్వరూ అడుగు పెట్టడానికి వీల్లేదని, కానీ రెవెన్యూ అధికారులు వాటిని పట్టించుకోకుండా భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ రైతులను ఆందోళనకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, రైతు నాయకులు టి.పేర్రాజు,టి.అప్పలరాజు,ఎం.రమేష్ రాజు, కె.నానాజీ, టి.జోగిరాజు, కె.వెంకటరమణ, అప్పారెడ్డి, శేషారెడ్డి, రాజారావు, టి.వెంకటరాజు, ఎం.సూర్య చంద్రరాజు, టి.సుబ్బరాజు పాల్గొన్నారు.

పిఆర్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్
కార్యవర్గం ఎన్నిక

ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-గొలుగొండ: ఏపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గొలుగొండ మండల యూనిట్ ఎన్నిక బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికలకు గొలుగొండ, కొయ్యూరు మండలంలో గల సిబ్బంది, హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. విశాఖ జిల్లా అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ వై.రామకృష్ణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికలకు ఒక్కొక్క నామినేషన్ రావడం వలన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

జిల్లా అధ్యక్షులు ఎస్.సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సీతారామరాజు హాజరై ఎన్నికలు పరిశీలించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎ.మహేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా డి.బాలమురళీకృష్ణ, సెక్రటరీగా ఎం.జ్యోతి, జాయింట్ సెక్రటరీ పి.అనిత, ట్రెజరర్ శ్రీదేవి, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్ 1 రవికుమార్, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్ 2 మోహన్‌కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వీధి కుక్కలకు రేబిస్ వ్యాక్సినేషన్

వీధి కుక్కలకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారులు

ప్రజాశక్తి -మాడుగుల: మాడుగుల గ్రామంలో మంగళవారం వీధి కుక్కలు దాడి ఘటనపై పశుసంవర్థకశాఖ అధికారులు స్పందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. రామ్మోహనరావు మాడుగుల గ్రామం సందర్శించారు. గ్రామంలో 15 వీధి కుక్కలకు యాంటీ ర్యాబిస్ టీకాలు వేసినట్లు మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్. చిట్టి నాయుడు తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి, గ్రామాల్లో కుక్కలకు ఎఆర్‌వి వేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది సహకరించాలని డాక్టర్ చిట్టినాయుడు కోరారు.

కుక్క కాటు బాధితుడు జాగాని వెంకట అర్జున్ ఇంటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు వ్యాక్సినేషన్ చేయించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కొంకి అప్పారావు, కింతలి పశు వైద్యాధికారి డాక్టర్ కె. శివ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, పంచాయితీ శానిటరీ ఇన్స్పెక్టర్ నారాయణరావు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ వర్మ సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా వరి కోతలు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. దిత్వా తుపాన్ వలన వర్షాలు కురుస్తాయని హెచ్చరికల నేపథ్యంలో వరి పంట పండి ఎర్రగా మారినప్పటికి రైతులు ఇప్పటి వరకు పంటకోతలను వాయిదా వేసుకొచ్చారు. ఇప్పుడు ఆకాశం మబ్బులు వీడి ఎండలు కాస్తున్న తరుణంలో రైతులందరూ వరి చేను కోతపై దృష్టిసారించారు. పండిన వరి చేను ఎక్కువ కాలం కొయ్యకుండా ఉంచితే గింజలు రాలిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. మండలంలో 3,900 ఎకరాల్లో వరిపంట సాగు జరిగింది. విప్పలపాలెం, రావణాపల్లి సాగునీటి వనరుల ఆయకట్టు ప్రాంతాల్లో వరి పంట అంతా కోత దశకు వచ్చింది. దీంతో వరికోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి.

పొలాల్లో కోసిన వరిచేను

ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తాం

నియోజకవర్గంలో అధికారికంగా ధాన్యం సిద్ధమౌతున్న తరుణంలో వెంటనే మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని మండల వ్యవసాయాధికారి సుధారాణి తెలిపారు.తేమ లేకుండా ధాన్యం నిల్వ చేసుకోవాలని సూచించారు.

పైర్ల సస్యరక్షణపై అవగాహన

పైర్ల సస్యరక్షణ చర్యలపై అవగాహన

ప్రజాశక్తి -నక్కపల్లి : వరి కోతకు ముందు వచ్చే తెగుళ్ళు, చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ రైతులకు సూచించారు. గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలో రేబాక, దోసలపాడు , కాగిత, వేంపాడు గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటనలో వ్యవసాయ సిబ్బందితో కలిసి వరి పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం చాలా చోట్ల వరి గింజ గట్టి పడే దశ నుంచి కోత దశకు చేరుకుందని, కొన్ని ప్రాంతాల్లో ఆలస్యపు నాట్లు వల్ల వరిచేను ఇంకా పాలుపోసుకునే దశలో ఉందన్నారు. ఇప్పటికే శ్రీకాకుళం సన్నాలు (ఆర్‌జిఎల్ 2537) రకంలో మానిపండు తెగులు, కంకినల్లి, రెల్ల రాల్చు పురుగు గమనించడం జరిగిందని, రైతులు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సస్యరక్షణకు క్రిమి సంహారకాలపై అవగాహన కల్పించారు. పంట కోత ప్రయోగాలపై శిక్షణనిచ్చారు .సాయిల్ హెల్త్ కార్డ్, ఉద్యాన పంటల యాజమాన్యంపై వివరించారు. కార్యక్రమంలో ఎఇఒలు శ్రీనివాస్, సాయి, వ్యవసాయ సహాయకులు ధనరాజ్, శిరీష, లావణ్య, ప్రశాంతి, వివిధ గ్రామాల ఆర్ఎస్‌కె సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో బండారు సమీక్ష

అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే బండారు

ప్రజాశక్తి -మాడుగుల : మాడుగులలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హౌసింగ్, సర్వ శిక్ష అభియాన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 యాప్‌లో రిజిస్ట్రేషన్లు అప్‌లోడ్, ఇ ఇతర విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు నాలుగు మండలాల హౌసింగ్, సర్వ శిక్ష అభియాన్ అధికారులు పాల్గొన్నారు.

కోతుల బెడద నుంచి రక్షణ కల్పించండి

• భయంతో ఇళ్లకు తరలిపోతున్న హాస్టల్ విద్యార్థినులు
• సమస్య పరిష్కారానికి సిపిఎం నేతల వినతి

ప్రజాశక్తి- రావికమతం: మండల కేంద్రంలో కోతులు వీరవిహారం చేస్తూ బిసి, ఎస్‌సి హాస్టల్ విద్యార్థులపై దాడికి పాల్పడుతున్నాయని, బాలికల రక్షణకు తగు చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. గోవిందరావు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కోరారు. బుధవారం తహశీల్దార్ అంబేద్కర్ కువినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగాసిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె గోవిందరావు మాట్లాడుతూ కోతుల బెడదతో గిరిజన బాలికలు పడుతున్న అవస్థలను స్వయంగా పరిశీలనకు జిల్లా కలెక్టర్ సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఒకరోజు బస చేయాలనికోరారు.అనకాపల్లి జిల్లా రావికమతం సాంఘిక సంక్షేమ హాస్టల్ లో 134 మంది బాలికలు ఉండగా, వీరిలో చీమలపాడు పంచాయతీ పెదగరువు, రాయిపాడు, అజయ్యపురం ,చీమలపాడు, కళ్యాణపులోవ, ఇతర మండలాల ఆదివాసీ గిరిజన విద్యార్థులున్నారన్నారు. వీరిలో పాలికి స్నేహ, సేదరిమంగ అనే విద్యార్థులపై కోతులు దాడి చేశాయన్నారు. వీరిని హాస్టల్ వార్డెన్ నర్సీపట్నం ఏరియా హాస్పిటల్‌లో జాయిన్ చేసి చికిత్స అందించారని, అనంతరం కోతి దాడికి గురైన

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నేత గోవిందరావు

విద్యార్థులను వారి తల్లిదండ్రులు స్వగ్రామాలకు తీసుకొని వెళ్ళిపోయారన్నారు .కోతుల భయంతో మరో 50 మంది హాస్టల్ విద్యార్థినులు సొంతూళ్ళ కు వెళ్లిపోయి, ప్రతిరోజూ పాఠశాలకు తమ గ్రామం నుంచి వచ్చి పోతున్నారన్నారు. గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు కూలి పనులు మానుకొని ప్రతిరోజు ఆటోలు, బైకులపై తమ పిల్లలను పాఠశాలకు ఉదయం తీసుకురావడం, సాయంత్రం ఇంటికి తీసుకు వెళ్లడం చేస్తున్నారన్నారు. తక్షణమే అధికారుల స్పందించి కోతుల బెడద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, విద్యార్థుల భయాన్ని పోగొట్టాలని కోరారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న ఎస్ఐ సతీష్

ప్రజాశక్తి- చీడికాడ : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాల అధిరోహి ంచాలని ఎస్ఐ బి.సతీష్ తెలిపారు చీడికాడ మండ లం ఆదర్శ పాఠశాల లో ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సంకల్పం అవగాహన కార్యక్రమం నిర్వహించారు సతీష్ మాట్లాడుతూ గంజాయి రవాణా, అమ్మకాలు, వినియోగం ఏదైనా చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. గంజాయి కేసులో కఠిన జైలుశిక్షతోపాటు జరిమానా విధిస్తారన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి భవిష్యత్తును చక్కదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి స్కూల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

13న జాతీయ లోక్అదాలత్ను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న న్యాయమూర్తి లావణ్య

ప్రజాశక్తి-మాడుగుల: ఈనెల 13న మాడుగుల కోర్టు ఆవరణలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ను జయప్రదం చేయాలని మాడుగుల జూనియర్ సివిల్ జడ్జి ఎస్ లావణ్య సూచించారు. బుధవారం కోర్టు ఆవరణలో పోలీస్ అధికారులు, న్యాయవాదులతోనూ సమావేశ నిర్వహించారు. ప్రజలలో లోకదాలత్పై అవగాహన కల్పించాలని, రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకునేలా చైతన్యవంతం చేయాలన్నారు. వివిధ కేసుల పురోగతిపై పోలీసు అధికారులు దృష్టిచారించాలన్నారు. లోకదాలత్ ద్వారా అత్యధికంగా కేసులు రాజీ పడే విధంగా అందరూ చూడాలన్నారు ట్రాఫిక్ పెండింగ్ చలానాలసౌ చర్చించారు. హైకోర్టు తీర్పు మేరకు పెండింగ్ చలానాలను లోక్అదాలత్లో పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు.

'విభిన్న' క్రీడా పోటీల్లో సత్తా

అధికారుల నుంచి బహుమతులు స్వీకరిస్తున్న విజేతలు

ప్రజాశక్తి- రావికమతం: జిల్లా స్థాయి పారా స్పోర్ట్స్ మీట్లో రావికమతం మండల వికలాంగ విద్యార్థులు సత్తాచాటి బంగారు పతకాలను సాధించారని మేడివాడ హైస్కూలు ప్రత్యేక ఉపాధ్యాయుడు బి. మహాలక్ష్మి నాయుడు తెలిపారు. అనకాపల్లి ఎంఎఎల్ కళాశాలలో బుధవారం నిర్వహించిన సమావేశంలో రావికమతం మండల వికలాంగ విద్యార్థులు వివిధ క్రీడ విభాగాల్లో 12 బంగారు, మూడేసి రజత, కాంస్య పతకాలను సాధించి డిఇఒ గిడ్డి అప్పారావు నాయుడు నుంచి బహుమతులు స్వీకరించారన్నారు. మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి. బాబురావు శారీరక వైకల్యం బాలుర విభాగంలో 100 మీటర్ల పరుగు పందెం, జావెలిన్ త్రో, షాట్పుట్ క్రీడా పోటీల్లో ప్రథమ స్థానం,సాధించి బంగారు పతకాలను, కస్తూరిబా బాలిక విద్యాలయానికి చెందిన నలుగురు వికలాంగ బాలికలు రాజాన మానస, సుంకర దివ్య మణికంఠ, చైతన్య, హేమదుర్గ వివిధ క్రీడ పోటీల్లో పాల్గొని బంగారు, వెండి పతకాలను , కొత్తకోట జూనియర్ కళాశాలకు చెందిన కొట్యాడ రాము, జలుమూరు ధనలక్ష్మి, మల్లేటి ఆనంద్, వేపాడ దుర్గ పలు విభాగాల్లో బంగారు పతకాలను, ఏపీ మోడల్ స్కూల్ చెందిన శారీరక వికలాంగుల వీల్ చైర్ క్రీడా పోటీల్లో బంగారం, వెండి పతకాలను సాధించారని మహాలక్ష్మి నాయుడు తెలిపారు. పతకాలను సాధించిన వికలాంగ విద్యార్థులను, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడు, ఎంఇఒలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

స్క్రబ్ టైఫస్పై అవగాహన

ప్రజాశక్తి- మాడుగుల : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ఎంపిడిఒ కొంకి అప్పారావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కేజేపురం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ పాత్రుడు మాట్లాడుతూ, ఈ వ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఈ వ్యాధిపై ముందు జాగ్రత్తలు తీసుకొనే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పంచాయతీరాజ్శాఖ మంత్రి,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్తో మాటా మంతి కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శులు వర్చువల్గా పాల్గొన్నారు.

జోరుగా సిఐటియు జాతీయ మహాసభ ప్రచారం

పలుచోట్ల విరాళాల సేకరణ

అనకాపల్లిలో కరపత్రాలను పంచుతూ ప్రచారం చేస్తున్న సిఐటియు నేతలు ,కార్మికులు

ప్రజాశక్తి- నర్సీపట్నం రూరల్ : సిఐటియు జాతీయ మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ నర్సీపట్నం ఇంద్ర మార్కెట్ ముఠా కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ఇంద్రా మార్కెట్, పాత బస్సు స్టాండ్, సరస్వతి ప్రెస్ లైన్లో దుకాణదారులు,, ఆటో కార్మికులను కలిసి బుధవారం విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ కార్మికులు పక్షాన నిరంతరం పోరాడుతున్నా సిఐటియు జాతీయ మహాసభ మొదటిసారిగా విశాఖ పట్నంలో జరుగుతున్నాయన్నారు. మహాసభలో భాగంగావచ్చేనెల 4న ఆదివారం విశాఖనగరంలో ర్యాలీ, ఆర్కె బీచ్లో బహిరంగసభలో పెద్దఎత్తున కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మహాసభలకు సిఐటియు జాతీయ, రాష్ట్ర ప్రముఖులతోపాటు సినీనటులు ప్రకాష్ రాజ్, కమలహాసన్, గాయకులు గోరేటి వెంకన్న, పాటల రచయిత సుద్దాల అశోక్ తేజ, గాయని మంగ్లీ తదితరులు పాల్గొంటారన్నారు కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు డి. శివ, ముఠా నాయకులు ఎన్. రాము, శేషు తదితరులు పాల్గొన్నారు.

రావికమతం: సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం ఇంటింటా నిధిని వసూలు చేసినట్లు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. గోవిందరావు, సిఐటియు మండల కార్యదర్శి వజ్రపు సత్యవతి, మహిళా మండలి అధ్యక్షురాలు సత్యవతి తెలిపారు. ఈనెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖలో సిఐటియు జాతీయ మహాసభలు జరుగుతాయన్నారు.

అనకాపల్లి : సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం అనకాపల్లి పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మహాసభల నిర్వహణకు విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి .శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్ శ్రీరామ్ మాట్లాడుతూ ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో మొట్ట మొదటి సారి జరుగుతున్న అఖిలభారత మహాసభలను కార్మికవర్గం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కాళ్ల తేలయ్య బాబు, బొప్పే ఉమామహేశ్వరరావు, అల్లు రాజు, గండి నాయన బాబు, భీశెట్టి అప్పారావు, బోడి రాజు, కనకాల అప్పలరాజు, కాపుశెట్టి అప్పారావు, ముఠా, పార్సిల్ ముఠా కార్మికులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : సిఐటియు మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. అచ్యుతాపురంలో బుధవారం దుకాణాలకు వెళ్లి మహాసభ నిర్వహణకు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొనే సమస్యలను చర్చించి భవిష్యత్తులో పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్.రాము, కె.అప్పారావు, కె.సోమునాయుడు, ఆర్.లక్ష్మీ, వరలక్ష్మి, నారాయణమ్మ, రాజ్యలక్ష్మి, జి నారాయణమ్మ పాల్గొన్నారు.

రాంబిల్లిలో విరాళాల సేకరణలో సిఐటియు నేతలు ,కార్మికులు

రాంబిల్లి : సిఐటియు మహాసభల జయప్రదం కోరుతూ రాంబిల్లి గ్రామంలో, సిఐటియు నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి విరాళాలు సేకరించారు. చిరు వ్యాపారులను కలిసి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు, నాయకులు జి దేవుడు నాయుడు, చందక రామకృష్ణ, ధోని కాసియా, ఎం రమణ తదితరులు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని తాళ్లపాలెం ముఠా కార్మికులతో కలిసి సీఐటీయూ అఖిలభారత మహాసభల వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు, ఐద్వా నాయకులు డిడి వరలక్ష్మి, ముఠా కార్మికులు నాగరాజు, అప్పారావు, సత్యనారాయణ, నాయుడు పాల్గొన్నారు.

అంగన్వాడీల ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-చోడవరం : అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని, ప్రీస్కూల్ను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12వ తేదీన అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళన జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ధర్నా కరపత్రాన్ని బుధవారం అంబేద్కర్ భవన్లో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలకు 2019 నుండి వేతనాలు పెంచలేదన్నారు. దీనిపై 2023 డిసెంబర్లో సమ్మె సందర్భంగా తాము అధికారంలో రాగానే వేతనాలు పెంచుతామని నాడు టిడిపి నాయకులు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. కాని కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు వేతనాలు పెంచలేదన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల వద్ద ఆందోళన నిర్వహిస్తున్నామని, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి అంగన్వాడీల వాణిని గట్టిగా వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కె.కొండమ్మ, కె.మహాలక్ష్మి, రంగ లక్ష్మి, రాయవరపు వరలక్ష్మి, సీరం రమణమ్మ ఎస్ అలివేలు మంగ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అంగన్వాడీ యూనియన్ నాయకులు

క్రీడా పోటీల్లో తానాం విద్యార్థుల ప్రతిభ

పతకాలు చూపుతున్న విద్యార్థినులు

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని లంకెలపాలెం జెడ్పీ హైస్కూల్లో ఎన్టీపీసీ సింహాద్రి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రూరల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్లో తానాం ఎంజెపి గర్ల్స్ స్కూల్ అండ్ కాలేజీ విద్యార్థినులు ప్రతిభ చూపారు. ఖోఖోలో వై.లోహిత, కె.మంజుశ్రీ, జి పూర్ణ, జె.స్వాతి, జి.మీనాక్షి, పి.కావ్యవల్లి, కే.లావణ్య, ఏ.జ్ఞాన ప్రసోన, ఆర్.జ్యోతిర్మయి ప్రథమ స్థానం సాధించారు. కబడ్డీలో బి.సత్యవతి, బి.రామ మోదమ్మ, వి.రేణుక, పి.రిషితి, పి.కావ్యవల్లి, కే దివ్య, కే.లావణ్య ద్వితీయ స్థానం సాధించారు. 100 మీటర్ల రిలేలో ఏ జ్ఞాన ప్రసోన, జి హేమవసంత, ఆర్.జ్యోతిర్మయి, కే.లావణ్య, షాట్పుట్లో కే దివ్య ప్రథమ స్థానం, 200 మీటర్ల రన్నింగ్లో కే లావణ్య ద్వితీయ స్థానం, లాంగ్ జంప్లో ఈ జ్ఞాన ప్రసోన తృతీయ స్థానం సాధించాయారు. వీరిని పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్.రమా మోహిని, ఏటీపీ పి.చంద్రకళ, పిఇటి ఎస్. గౌరీ అభినందించారు.

రోడ్ల నిర్మాణానికి రూ.16 కోట్లు మంజూరు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రతిపాదనలతో అనకాపల్లి కసింకోట మండలాలలో రోడ్లకు రూ.16 కోట్ల రూపాయల నిధులు కేటాయింపు చేసినట్లు కూటమి నేతలు పేర్కొన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో వారు మాట్లాడారు. సమావేశంలో ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, టిడిపి మండలం అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి), జనసేన మండల నాయకులు గంగుపాము జగదీష్, సిహెచ్ఎన్ అగ్రహారం కోపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ బంటు రవి, మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మన్ కర్రి సత్యనారాయణ, టిడిపి నాయకులు ఉగ్గిన రమణమూర్తి, కసింకోట పిఎసిఎస్ ఛైర్మన్ సిదిరెడ్డి శ్రీను, దాడి నాగరాజు పాల్గొన్నారు.

నేడు ఎంపిపి ఎన్నిక

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : యలమంచిలి మండల పరిషత్ అధ్యక్షుని ఎన్నిక గురువారం జరగనుంది. ఈ మేరకు ప్రిసైడింగ్ అధికారి, మండల స్పెషలాఫీసర్ పికెపి ప్రసాద్ బుధవారం యలమంచిలి ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించి ఏర్పాట్లు చేశారు. ఎంపీపీ ఎన్నిక గురువారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండలరావు పాల్గొన్నారు.